విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక


అనంతపురం
శ్రీ సత్యసాయి
బుధవారం 13 ఆగష్టు 2025

# Pranay Reddy & Rohitha Reddy



విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి 5
బుధవారం 13 ఆగస్టు 2025

# జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

అనంతపురం, ఆగష్టు 12 (అనంత ప్రభ)
జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సచిన్ రహెూర్ సెయింట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీ, అనంతపురం నందు లాంఛనంగా ప్రారంభించడమైనది.

ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ 400 %ఎస్త్ర% మాత్రలు పంపిణీ చేయడం జరిగింది.
జిల్లాలో మొత్తం 5,99,852 మంది పిల్లలను ఈ కార్యక్రమం ద్వారా లక్ష్యంగా పెట్టుకొని 585364( 97.58%)మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ అందించడమైనది.

అసిస్టెంట్ కలెక్టర్ గారు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టాబ్లెట్ నోటి ద్వారా నమిలి చప్పరించి తీసుకోవడం ద్వారా
పిల్లలలో కడుపులో ఉండే నులి పురుగులను నిర్మూలించడం, రక్తహీనత, బలహీనత, ఎదుగుదల లోపాలను నివారించడం జరుగుతుందన్నారు.

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వంటి 4,750కి పైగా కేంద్రాలలో ఈరోజు మాత్రలు పంపిణీ చేసస్తున్నారన్నారు.

మాత్ర తీసుకోని పిల్లలకు మాప్-అప్ రౌండ్ ద్వారా తిరిగి ఈనెల 20వ తారీకు నాడు పంపిణీ చేయడం జరుగుతుంది.
వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా లోని 1 సంవత్సరము వయసు ఉన్న పిల్లలు నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ,ఆరోగ్యశాఖ సిబ్బంది మాత్ర వేసుకున్న తర్వాత ఏదైనా దుష్ప్రభావం కలిగితే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమం అనంతరం వైద్యాధికారి గణాంకాలను ఈ రోజు కార్యక్రమం అనంతరం అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.



జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డా. జి.నారాయణస్వామి, మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతి రోజు శారీరక వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి ఆహారపు అలవాట్లను,వ్యాయామాలను అలవర్చుకోవాలన్నారు.
అలాగే విద్యార్థుల చేత చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర ఎన్ డి డి నోడల్ అధికారులు డా. నరేష్, డా. నాగేంద్ర మాట్లాడుతూ పిల్లలందరూ ఆరు నెలలకు ఒకసారి ఈ ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ద్వారా నులిపురుగుల నిర్మూలనతో పాటు మంచి ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘన ర్యాలీ



ధర్మవరం, ఆగష్టు 12 (అనంత ప్రభ)
మన దేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోంది. ఆ పిలుపు నేపథ్యంలో, రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో, రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, పోతుకుంట గ్రామ సర్పంచ్ అంగజల నాగవేణి అధ్యక్షతన, అంగజల రాజశేఖర్ సహకారంతో, మంగళవారం పోతుకుంట గ్రామంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించబడింది. గ్రామ వీధులలో పిల్లలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని, చేతుల్లో జాతీయ పతాకాన్ని ఊపుతూ దేశభక్తి గీతాలను ఆలపించారు. పిల్లలు నేటి బాలలే రేపటి పౌరులు అన్న భావనతో, తమ చదువులో రాణించి దేశం కోసం పని చేయాలనే స్ఫూర్తితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ం ప్రతి భారతీయుడి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయడం ద్వారా దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతిబింబిద్దాం. జెండా కేవలం ఓ వస్తువు కాదు, అది మన స్వాతంత్ర్యం, త్యాగం, గౌరవానికి ప్రతీక. ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య వేడుకలలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఈ సందర్భం, భవిష్యత్ తరాలకు దేశభక్తి పాఠం నేర్పే ఒక గొప్ప వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యంపీడీవో వెంకటేష్, పోతుకుంట సర్పంచ్ అంగజాల నాగవేణి, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రమహేష్, శ్యామరావు భక్తవత్సలం, నారప్ప, రవి, వరలక్ష్మి, జగ్గా నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు

## అనంత లో వైసీపీ యువనేత వివాహానికి ముస్తాబైన కళ్యాణ వేదిక...





- ప్రణయ్ రెడ్డి, రోహితల,కళ్యాణ వేదిక పనులను పర్యవేక్షిస్తున్న
- కూడేరు యూత్ కన్వీనర్ కేశన్న,కుమ్మతి హనుమంత రెడ్డి, తదితరులు
- అనంత జిఎంఆర్ గ్రౌండ్ లో చురుగ్గా సాగుతున్న పెళ్లి పనులు
- వేదికలో అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు సిద్ధం..




కూడేరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు రాష్ట్ర యువనేత ప్రణయ రెడ్డి వివాహ వేడుక 14-8-2025 న జరగనున్న నేపథ్యంలో అనంతపురంలోని ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ సమీపంలోని జిఎంఆర్ గ్రౌండ్ లో వివాహ వేదిక విద్యుత్ దీపాల అలంకరణలతో అంగరంగ వైభవంగా అద్భుతంగా ముస్తాబు అవుతోంది. ఈ శుభకార్యానికి వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ వివాహ వేడుకకు సమయం తక్కువ ఉన్నందున వివాహ వేదిక పనులు గత వారం రోజులు గా కూడేరు వైసిపి మండల కన్వీనర్ కేశన్న, పి. నారాయణపురం సర్పంచ్ హనుమంత రెడ్డి తదితరులు దగ్గరుండి కళ్యాణ వేదిక పనులు పర్యవేక్షిస్తున్నారు. వేదిక పనులన్నీ దాదాపు ఆఖరి దశకు చేరుకున్నాయి. వివాహ శుభ కార్యానికి అతిథులుగా , వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు వైసిపి పార్టీ శ్రేణులు బంధువులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని సమాచారం మేరకు అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కళ్యాణ వేదికను వర్షానికి తడవకుండా , ఎండకు రక్షణగా కళ్యాణ వేదికను ముస్తాబు చేశారు. ఈ శుభకార్యానికి విచ్చేయ నున్న బంధుమిత్రులు, స్నేహితులు, ప్రముఖులు వైసిపి పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేయనున్నారు. ఈ వేడుక రాయలసీమ ప్రాంతంలో విశేష ఆకర్షణీయంగా నిలువ నుంది.

## బిజెపి నాయకులు పైన అక్రమ కేసు కొట్టివేత

ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)
2023 సంవత్సరంలో హిందువుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే శంకర్ నారాయణ గారి మాటలు నిరసిస్తూ బిజెపి నాయకులు చేసిన వ్యక్తిగత కండనలను అధికారం ఉపయోగించి అక్రమ కేసు బనయించినారు, ఆరోజు నుంచి ధర్మంకోసం పోరాడిన బిజెపి నాయకులు 18 నెలలు తరువాత ఈరోజు వారి కేసును కొట్టివేయడం జరిగింది. ఈ కేసు 10 మంది బిజెపి నాయకులు ఉన్నారు వారిలో మొదట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గారు, కడప జిల్లా ఇంచార్జీ వెంకటేశ్వర రెడ్డి గారు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య గారు, సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య గారు, గొంది అశోక్, కేఎం శ్రీనివాసులు, ఈశ్వర్ ప్రసాద్, రావెల చైతన్య, గోవర్ధన్, గణేష్ ఉన్నారు. వీరందరూ కూడా చివరకు న్యాయ%శీ% గెలిచిందని తెలియజేశారు, హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా మందికి అలవాటైపోయిందని ఇక నుంచి అయినా సమాజంలో మాట్లాడుతున్నప్పుడు




ప్రజాప్రతినిధులు ఒక వర్గాన్ని మెప్పు పొందడానికి ఇంకో వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరైనది కాదని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై వస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించిన.. సంగా తేజస్విని వాల్మీకి..!

అనంతపురం, ఆగష్టు 12 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు. తొలిసారిగా ఎమ్మెల్యే అయినప్పటి నుండి కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకుని మీఇంటికి - మీ ఎమ్మెల్యేఅంటూ నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలిచారు అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజల పక్షాన నిలబడి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని చూసి ప్రతిపక్ష నేతలకు మింగుడు పడటం లేదు, రోజురోజుకి ప్రజల్లో దగ్గుపాటి ప్రసాద్ గారికి పెరిగిపోతున్న ప్రజా ఆదరణని చూసి ఓర్వలేక పోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే అయిన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారిపై నిత్యం ఏదోఒక అసత్య ప్రచారం చేసి బురదజల్లే ప్రయత్నం చేయాలని చుస్తే సహించేది లేదు, తస్మాత్ జాగ్రత్త అని



హెచ్చరిస్తున్నాను.కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఎవరు ప్రయత్నించినా చూస్తూ ఊరుకునేది లేదు, గట్టిగా బుద్ధి చెబుతాం, అంతేకాకుండా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకునేలా విజ్ఞప్తి చేస్తామని తెలియజేస్తున్నాను..
ఇన్ని రోజులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు కేవలం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం పైనే దృష్టి పెట్టారు, కానీ ఇక నుండైనా కలుగులో దాక్కున్న ఊసరవెల్లుల్ని బయటికి లాగి ప్రజాక్షేత్రంలో వారికి బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను..

## ధర్మవరం పట్టణ త్రాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణ చర్యలు

ధర్మవరం, ఆగష్టు 12 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణంలో త్రాగునీటి సరఫరా సమస్యపై రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మంత్రి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏ.డి., ఈ.ఈ., ధర్మవరం మున్సిపల్ కమిషనర్, ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లను స్వయంగా పార్నపల్లి డ్యాం వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు వారు అక్కడికి చేరుకొని మోటర్లు, వాటి వైరింగ్, మరియు సాంకేతిక లోపాలను సమీక్షించారు. అక్కడ గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా మోటర్లకు సంబంధించిన సాంకేతిక లోపాలను తొలగించి, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేసి, పట్టణ ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించేలా తక్షణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,,,, మంత్రి గారి స్పష్టమైన మార్గదర్శకత్వంతో తక్షణమే చర్యలు తీసుకోవడం వల్ల, పట్టణానికి నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు



పూర్తి పూర్తవుతున్నాయి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడు మన సత్య కుమార్ యాదవ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి.ఈ. వీరేష్, ఈ.ఈ. సాయి కృష్ణ, ఏ.డి. నరసింహారెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేసు, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర, మాధవరెడ్డి, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర,
రూరల్ అధ్యక్షులు చంద్ర, అంబటి సతీష్, రవి, తదితరులు పాల్గొన్నారు

## మృతదేహానికి నివాళ్లు అర్పించిన టి డి పి నేత పి జే ఆర్.



ఆత్మకూరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామపంచాయతీల అనంతరం మంగళవారం రోజున శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సచివాలయ అధికారులు మరియు తెదేపా నాయకులు హాజరై గ్రామంలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, ఎస్టీ సెల్ మరియు యూనిట్ ఇంచార్జ్ గుజ్జుల వెంకటేష్, సింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాకే రామకృష్ణ, మదిగుబ్బ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహులు, గ్రామ నాయకులు బొమ్మయ్య, రాజశేఖర్, రాజేంద్ర, నాగరాజు, పోతన్న , మండల ఐటీడీపీ అధ్యక్షుడు బాల ఉజ్జినప్ప, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కూడేరు సచివాలయం-2 పరిధిలో "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమం




కూడేరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)

కూడేరు స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామసచివాలయం-2 కార్యాలయం ఆవరణం నందు శిలాఫలకం వద్ద కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. హర్ ఘర్ తిరంగా సందేశాన్ని చదివి ప్రజలకు అధికారులకు వినిపించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఏవో కేశవ, ఏపీవో పోలేరయ్య , ఈసీ రాజేష్ కుమార్, పంచాయతి సెక్రటరీ రమాదేవి, సచివాలయం మహిళా సంరక్షకురాలు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జయప్రకాశ్ గౌడ్,బొమ్మయ్య, అంకేభీమ,నారాయణస్వామి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది మండలప్రజలు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగికి ఘన సన్మానం




ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గంలో వైద్య ఆరోగ్యశాఖలో 33 ఏళ్లపాటు నిరంతర సేవలందించిన ఎంపీహెచ్ఈఓ రిటైర్డ్ ఉద్యోగి శ్రీరాములు గారికి ఘన సన్మానం జరిగింది. జూలై 31న ఆయన పదవీ విరమణ చేశారు. అనంతపురం జేఎస్పి ఫంక్షన్ హాల్‌లో ఆయన గౌరవార్థం పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభను ఉద్యోగులు, సహచరులు, స్నేహితులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ శ్రీరాములు గారు ఉరవకొండ, వజ్రకరూరు ప్రాంతాలలో ఎక్కువ కాలం ప్రజా సేవలందించారని, తన పదవీకాలమంతా కర్తవ్య నిష్ఠ, నిష్పాక్షికతతో పనిచేసి అందరి మనసులు గెలుచుకున్నారని కొనియాడారు. ఏపీ ఎన్జీవో సంఘంలో అధ్యక్షులుగా దీర్ఘకాలం సేవలందించి, ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అభినందన సభలో పాల్గొన్న ఉరవకొండ నియోజకవర్గంలోని పలువురు ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి శ్రీరాములు గారిని సన్మానించారు. ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం ఆయనకు మరపురాని జ్ఞాపకంగా మిగిలింది.

## దేవినేని ధర్మతేజను సన్మానించిన కుందుర్పి టిడిపి నాయకులు...



కళ్యాణదుర్గం, ఆగష్టు 12 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కుందుర్పి మండలం టౌన్ కన్వీనర్ వరుస గా మూడవసారి ఎన్నికైన సెట్టూరు రంగనాథ్ ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని ధర్మ తేజ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు ఇచ్చిన అవకాశాన్ని శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడతానని టౌన్.కన్వీనర్ గా ఎంపికైన రంగనాథ్ పేర్కొంటూ ఈ సందర్భంగా దేవినేని ధర్మతేజను కలసి కృతజ్ఞతలు తెలియజేస్తూ పూలమాలలతో ధర్మ తేజను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి గ్రామోత్సవం



ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

కనేకల్ మండలం మీనా హళ్లి గ్రామంలో సౌధతి రేణుకఎల్లమ్మ గ్రామోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌధతి రేణుక ఎల్లమ్మ దేవాలయం నుంచి గంగ నీళ్లు తీసుకుని వచ్చి, మీనా హళ్లి గ్రామంలో వేదవతి హగిరి నుంచి గంగ నీళ్ళు తీసుకొని వచ్చి పూరవీధుల గుండా ఊరేగించారు. గ్రామానికి చెందిన దేవరెంటి శ్యామక్క హగరి నుంచి గంగ నీరు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, దేవ రెంటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బెళుగుప్ప మండలం లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పై ర్యాలీ



ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం బెళుగుప్ప మండలంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించాం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 13, 14, 15 తేదీలలో ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమగ్రతను, గౌరవాన్ని కాపాడాలని, స్వాతంత్ర్య వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బెళుగుప్ప ఇంచార్జ్ దగ్గుపాటి సౌభాగ్య ,సందిరెడ్డి నారాయణ స్వామి ,దగ్గుపాటి శ్రీరాములు,జెట్టి గోపాల్, బెళుగుప్ప మాజీ అధ్యక్షులు వన్నూరుస్వామి, సుంకన్న , కోనంకి ఏరిస్వామి గారు, మనోహర్ , రామలింగ సుబ్రహ్మణ్యం రామాంజనేయులు సుధీర్ శేఖర్ , తిప్పయ్య , అభిరామ్ రవినాయక్ విద్యానికేతన్ పాఠశాల, సన్ రైజ్ పాఠశాల, గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులుమండల పురప్రముఖులు ఈ ర్యాలీలో అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం



కూడేరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఉషారాణి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది నులిపురుగులు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కరట్లపల్లి ఎంపీపీ స్కూల్ నందు మరియు కడదరగుంట పాఠశాలల నందు విద్యార్థినీలకు ఆల్బెండజోలు మాత్రలు 2సం.నుండి 19 సం. పిల్లలు దాదాపు 8100 మంది పిల్లలు ఉండగా 7950 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మందులు ఆల్బెండ జోలు మాత్రలు అన్నీ అంగన్వాడీ కేంద్రాలు స్కూల్స్ కే జి బి వి స్కూలు మరియు కాలేజ్లలో వేయడం జరిగినది. దాదాపు 98 శాతం మండలం మొత్తం వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నీ స్కూల్స్ హెచ్ యం లు టీచర్స్, అంగనివాడి వర్కర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సహాయ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గడిపుటి. నారాయణస్వామి



ఆత్మకూరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సంకల్పించడంతో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల వృద్ధుల సహాయ కార్పొరేషన్ చైర్మన్ గా గడిపూటి నారాయణస్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి రాష్ట్ర సహాయ కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి కి శాలువాలను కప్పి, పూలహారాలతో అభినందించారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణ స్వామి మాట్లాడుతూ నాపై ఉన్నటువంటి నమ్మకంతో నాకు ఈ పదవిని అప్పచెప్పినందుకు నా వంతు బాధ్యతగా పనిచేస్తానని నాకు ఈ పదవి రావడానికి ప్రత్యేక చొరవ చూపిన రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల లో జాతీయ నులిపురుల నివారణ దినోత్సవం





ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ నులిపురుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్ బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ పావని మాట్లాడుతూ నేల నుంచి సంక్రమించే నులిపురుల వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులలో రక్తహీనత సమస్య ఏర్పడుతుంది అని అన్నారు.

చేతుల శుభ్రత, మరుగుదొడ్ల వినియోగం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ, పాఠశాలలో, కళాశాల లో ఈ రోజు 4638మంది విద్యార్థులకు(98%)అల్ బెండజోల్ మాత్రలు వేసినట్లు మిగిలిన వారికి 20 వ తేదీ మాప్ అఫ్ రౌండ్ రోజున వేస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య, హెచ్ఎం షకీలా బాను సూపర్వైజర్లు శేఖర్ స్వర్ణలత పిఈటి చంద్రశేఖర్, ఏఎన్ఎం ఆశాజ్యోతి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదినారాయణ




శింగనమల, ఆగష్టు 12 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు.శింగనమల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బెంగళూరు హెయిర్ సెలూన్ షాప్ నందు లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ అర్హులైన నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ జీవో విడుదల చేయడంపై సీఎం చంద్రబాబునాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గడిచిన ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆదినారాయణ గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రిమండలి సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ-%××% సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొందాయన్నారు. ఈ షాపులన్నింటికీ నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు. నాయీ బ్రాహ్మణులకు అందించే ఉచిత విద్యుత్ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.100.20 కోట్లు భారం పడుతోందన్నారు.అలాగేదేవాలయాలో పనిచేసే నాయీబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచిన విషయాన్ని ఆదినారాయణ గుర్తు చేశారు. నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి ఎం మల్లికార్జున,నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ పార్లమెంట్ సభ్యులు ఎం వెంకటప్ప, నరసింహులు, ముని కుమార్, ఆయకట్టు ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, అనిల్ కుమార్ యాదవ్, కాయల సురేష్ యాదవ్, జడేజా శంకర్ నారాయణ, రేషన్ డీలర్లు మసూద్ వలి శివయాదవ్, యూనిట్ ఇంచార్జ్ మునీంద్ర, శంకర్ గౌడ్ నన్నేసాబ్, తలారి నరేష్, నీలకంఠ ఈశ్వరయ్య నారాయణస్వామి, రంగనాయకులు, బాలకృష్ణ రాజు, గురు ప్రసాద్, రామసుబ్బన్న, మునిరాజు, పిల్లు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల, వృద్ధ పౌరుల రాష్ట్ర సహాయ కార్పొరేషన్ చైర్మన్ గా జి. నారాయణస్వామి



ఆత్మకూరు, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల రాష్ట్ర సహాయ కార్పొరేషన్ చైర్మన్ గా గడుపూడి. నారాయణ స్వామి మంగళవారం రోజున ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి గడిపూడి నారాయణ స్వామికి శాలువ కప్పి, పులహారం తో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ చౌదరి, సురేష్ చౌదరి సింగంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా "జై జగనన్న" గళం - ప్రవాస నేతల పరిచయం



శింగనమల, ఆగష్టు 12 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రవాసాంధ్ర నేతలు కలిశారు.వివిధ దేశాల నుండి వచ్చిన నేతలను పార్టీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని సంకల్పబద్ధంగా పనిచేస్తామని, ప్రపంచవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు.తమను జగనన్నకు సమన్వయం చేసినందుకు ప్రవాస నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెదర్లాండ్స్ నుండి కార్తీక్ యల్లాప్రగడ, యూకే నుండి నరేష్ అనుమోలు, వెంకీ రెడ్డి, మల్లిరెడ్డి శ్రీవల్లి, నజీర్ ఖాన్, ఆస్ట్రేలియా నుండి చంద్రశేఖర్ రెడ్డి, యుఎస్ఎ%-%చికాగో నుండి శంకర్ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఎలియాస్, కువైట్ నుండి మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, సుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

## జెసిబి తో చురుకుగా సాగుతున్న రోడ్డు పనులు




ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి ఆదేశాల... మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్,కాలువ నిర్మాణ బృందం వారు.... బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం ముగింపు పనులను 13 రోజు సాయంత్రం మంగళవారం పర్యవేక్షించారు,కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గవి మఠం పరిసరాలు పర్యవేక్షణ



ఉరవకొండ, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని గవి మఠంపరిసరాల ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగళవారం పర్యవేక్షించారు. అభివృద్ధి పనులు, మరమ్మతులు పనులు చేయడానికి నివేదిక తయారు చేయమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాణి, సిబ్బంది నారాయణస్వామి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ...



కళ్యాణదుర్గం, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఆ సంస్థ యొక్క సమస్య పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ఎంపీలు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులు తో కలిసి ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని కేంద్ర పెద్దలకు వివరించి పరిష్కారం చూపే దిశగా చూడాలని కోరారు ఈ విషయం పట్ల కేంద్ర మంత్రులు కూడా సానుకూలంగా స్పందించారు అందులో భాగంగానే విజ్ఞప్తుల అనంతరం కార్యక్రమంలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమెలి నేని సురేంద్రబాబు ఘనంగా సన్మానించి తిరుమల తిరుపతి ప్రసాదాన్ని మంత్రి సోమన్నకు అందించారు ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సమస్య పరిష్కారం కోసం రెండు రోజులుగా ఢిల్లీ పర్యటనలో భాగంగా ఉమ్మడి జిల్లాల ఎంపీ ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రి సోమన్నతో పాటు కేంద్ర ఉక్కు పరిశ్రమ శాఖామంత్రి హెచ్డి కుమారస్వామిని ఎమ్మెల్యేలు ఎంపీలు ఘనంగా సన్మానించి ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని ఈ విషయాన్ని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో నే నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరించేలా చూడాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులను కోరారు ఉమ్మడి జిల్లాల ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ బి కే పార్థసారథి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు అమిలి నేని సురేంద్రబాబు దగ్గుపాటి వెంకటప్రసాద్ ఎమ్మెస్ రాజు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబును ప్రత్యేకంగా సన్మానించారు.

AP 5PG 13 08 2025 WEDNESDAY qxp_Layout 1 13-08-2025 07:56 AM Page 4



## నీరు నిల్వ ప్రాంతాల్లో ప్రత్యేక మోటార్లు ఏర్పాటు



ధర్మవరం, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలో గత రెండు రోజులుగా కురిసిన ఏకధాటి వర్షాల కారణంగా అనేక రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు తక్షణమే స్పందించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి గారు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి, పట్టణంలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక మోటార్లను ఏర్పాటు చేసి వర్షపు నీటిని పంపింగ్ ద్వారా తొలగించే చర్యలు చేపట్టేలా ఆదేశించారు. ముఖ్యంగా, ప్యాదిండి వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద భారీగా నిలిచిన వర్షపు నీరు కారణంగా కాలనీ వాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న మంత్రి గారు, అక్కడ కూడా మున్సిపల్ సిబ్బందిని అత్యవసరంగా హిటాచీలు, మోటార్లు అమర్చించి నీటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా, రైల్వే అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, ఆ అండర్ ప్యాసేజ్ బ్రిడ్జ్ వద్ద తరచుగా ఎదురయ్యే నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి తగిన చర్యలు వెంటనే ప్రారంభించాలని సూచించారు

## 43వ డివిజన్ లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం



అనంతపురం, ఆగష్టు 12 (అనంత ప్రభ)

ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని 43 వ డివిజన్ కార్పొరేటర్ అలీషేర్ ఇసాక్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రశ్నించారు. నగర పరిధిలోని 43వ డివిజన్ లో బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలపుడు సూపర్ సిక్స్, మ్యానిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక, తొలి ఏడాది పూర్తిగా ఎగరగొట్టి రెండో యేడాది అరకొరగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళ్తుంటే వైసీపీ హయాంలోనే తమకు సంక్షేమ పథకాలు బాగా అందేవని, రెట్టింపు పథకాలు ఇస్తామని కూటమి నేతలు చెపితే ఓటువేసి మోసపోయామని ప్రజలు చెపుతున్నారన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు బాగేపల్లి కిషోర్ బాబు, ధను బాబు, అబ్దుల్ సుకుర్, వడ్డే నవీన్, వడ్డే గణేష్, బోయ నరేంద్ర, వడ్డే పార్థసారథి, వడ్డే యశ్వంత్, తయుబ్, జెస్సు, సాయి, నంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 422 సీట్లు పెంపుదల కోసం బి.ఎస్.పి పార్టీ నాయకుల కృషి

అనంతపురం, ఆగష్టు 12 (అనంత ప్రభ)

అనంతపురం బి.ఎస్.పి.ఆధ్వర్యంలో నరేంద్ర బాబు పత్రిక ముంకంగా తెలుపుతూ నగరంలోని గురుకుల పాఠశాలల్లో సీట్ల పెంపుదల కోసం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు సూచనలతో యువ నాయకులు నరేంద్రబాబు, ఉరవకొండ మొండ్ల ప్రభాకర్ గత రెండు నెలలుగా కృషి చేశారు. అనంతపురం కలెక్టర్లకు,డీసీవో విజయలక్ష్మి మేడం తో విజయవాడ ప్రిన్సిపల్ సెక్రటరీతో చర్చించి, జిల్లాల వారీగా కాకుండా విద్యార్థుల ఆధారంగా జీవో జారీ చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుల పోరాటం ఏసి జీవో తీసుకొని రావడంతో 422 సీట్లు అదనంగా మంజూరయ్యాయి. ఈ విజయాన్ని మీడియా ద్వారా వెల్లడిస్తూ, కలెక్టర్లకు మరియు డీసీవో విజయలక్ష్మి మేడంకు అభినందనలు తెలిపారు. ఎవరూ అధైర్యం చెందకుండా అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులు అధికారులతో సహకరించి సీట్లు కేటాయించుకోవాలని విజ్ఞప్తి చేశారు









## సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..


కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.

ఐస్డ్ కాఫీ..

మీరు ఇంట్లోనే ట్రై చేసే ఈజీ కాఫీల్లో ఇది ఒకటి. ఓ గ్లాస్ తీసుకుని అందులో కొద్దిగా ఐస్, నీరు కలపండి. దీనిలో నురుగు రావడానికి మరోగా గ్లాస్ అటు ఇటు తిప్పండి. చివరగా ఇందులో లో ఫ్యాట్ బాదం మిల్క్, ఏదైనా స్వీటనర్‌ని కొద్దిగా కలిపి ఆస్వాదించడమే.

మిల్క్ ఐస్డ్ లాటే..

ఐస్డ్ లాటే అనేది బెస్ట్ సమ్మర్ ఎస్ప్రెస్సో డ్రింక్. ఇది లో ఫ్యాట్ మిల్క్, స్ట్రాంగ్ ఎస్ప్రెస్సో కాంబినేషన్. ఇది ఐస్, లో ఫ్యాట్ మిల్క్ కాంబినేషన్. ఇందుకోసం మీకు మీరు లో ఫ్యాట్ మిల్క్‌లో కొద్దిగా ఐస్ వేసి దాని పై దానిని రెండు గ్లాసులతో అటు ఇటుగా అంటూ నురగ వచ్చేలా చేయండి. దీనిలో కొద్దిగా ఎస్ప్రెస్సో షాట్స్ వేసుకోవచ్చు. దీనిపై మీరు వెనీలా, కారమెల్, హాజల్ నట్ కూడా వేసుకుని ఆస్వాదించడమే. ఇలా ఇంట్లోనే ఈ కాఫీలను తయారు చేసి హాట్ సమ్మర్‌ని కూల్‌గా మార్చేసుకోండి.

లెమన్ కాఫీ..

ఇప్పుడు కప్పు తాజాగా తయారు చేసిన కాఫీకి కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి కలపండి. ఈ మూడింటి కాంబినేషన్ మెటబాలిజంని ఇంప్రూవ్ చేసి ట్యాక్సిన్స్ బయటికి పంపించి బరువు తగ్గేలా చేస్తుంది.

## ఇంట్లోనే ఈ వర్కౌట్స్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు..



వర్కౌట్ చేయడం అంటే జిమ్‌కి వెళ్ళాలి. టైమ్ స్పెండ్ చేయాలి. ఆ టైమ్‌కే వెళ్ళాలని బాధపడతారు కొంతమంది. అలా కాకుండా హాయిగా ఇంట్లోనే మీకు వీలున్న టైమ్‌లో వర్కౌట్ చేస్తే బావుంటుంది. ఫిట్‌నెస్ గోల్ రీచ్ అయినట్లే.. ఇవి చేయడం వల్ల బరువు కూడా తగ్గుతారంటే.. ఎగిరి గంతేయరు. మరి అలాంటి వర్కౌట్స్ ఏంటి? బరువు తగ్గేందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

**బరువు తగ్గించే వర్కౌట్స్..**

కొన్ని వర్కౌట్స్ ఇంట్లోనే చేయొచ్చు. వీటి వల్ల బరువు తగ్గుతారు. అందులో స్క్వాట్స్, లంజ్, పుష, పుల్ ఇలా చాలా ఉన్నాయి. ఇందులో చాలా వరకూ కూడా ఎలాంటి ఎక్విప్‌మెంట్స్ లేకుండానే చేయొచ్చు. వీటితో బరువు తగ్గొచ్చు. వీటితో పాటు కొద్దిగా వాకింగ్. గార్డెనింగ్, పోషకాహారం తినడం వంటివి చేయడం వల్ల త్వరగా తగ్గుతారు.

**స్క్వాట్స్..**

స్క్వాట్స్ చేయడం వల్ల కాళ్ళు, తొడ భాగంలోని కొవ్వు తగ్గుతుంది. తుంటి, మోకాళ్ళను ఒకేసారి కిందకి వంచడం ద్వారా చాలా వరకూ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోనూ క్వాడ్రిస్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లుట్స్, అడిక్టర్స్, కోర్ అనే వేరియేషన్స్ ఉంటాయి. కిందకి బాడీని వంచి నిలబడడం వల్ల పొజిషన్ మెరుగ్గా మారి మంచి రిజల్ట్ ఉంటుంది.

**హింగ్..**

కల్ట్.ఫిట్ ఫిట్‌నెస్ ట్రైనర్ స్ఫూర్తి ప్రకారం.. ఈ వర్కౌట్ చేయడం వల్ల తొడలను ముందుకు వంచి మోకాళ్ళని గట్టిగా ఉంచుతాం. దీని వల్ల మీ గ్లూట్స్, హామ్ స్ట్రింక్, కోర్ ఇన్వాల్వ్ అవుతుంది. దీని వల్ల ఆ భాగంలోని

## పసుపుతో ఇలా చేస్తే నల్లని పెదాలు ఎర్రగా మారతాయి..



వారానికి ఒకటి, రెండు సార్లు ఫిజికల్ ఎక్స్‌ఫోలియేటర్ వాడడం.
రోజు బయటికి వెళ్ళే ముందు మీ పెదాలపై సన్‌స్క్రీన్ రాయడం.
పొగత్రాగే అలవాటు ఉంటే దానిని దూరం చేసుకోవాలి. దీని వల్ల పెదాలు నల్లగా మారతాయి.
అదే విధంగా, పెదాలను కొరకడం, నొక్కడం వంటివి చేయొద్దు. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ వంటి సమస్య వస్తుంది.

**ఇంటి చిట్కాలు..**

అలానే పిగ్మంటెడ్ లిప్స్ సమస్యకి ఇంటి చిట్కాలు కూడా చెక్ పెడతాయి. అందుకోసం.. రాత్రి పడుకునే ముందు నిమ్మకాయని కట్ చేసి జ్యూస్‌ని పెదాలనపై నిదానంగా అప్లై చేయండి. మరుసటి రోజు ఉదయం, మీ పెదాలను చల్లని నీటితో కడగాలి. దీనిని రెగ్యులర్‌గా చేస్తే 30 రోజుల్లో సమస్య తగ్గుతుంది.

నిమ్మతో పాటు చక్కెర..



అదే విధంగా నిమ్మచెక్కని చక్కెరలో అది కొద్ది మీ పెదాలను స్క్రబ్ చేయండి. కాసేపటి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

నిమ్మలోని బ్లీచింగ్ ఏజెంట్ నలుపుదనాన్ని దూరం చేస్తుంది. దీని వల్ల పెదాలు చక్కగా కనిపిస్తాయి. అయితే చక్కెర గరుకుదనం పెదాలకి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. గట్టిగా రుద్దకూడదని గుర్తుపెట్టుకోండి.

గ్లిజరిన్‌తో..




అదే విధంగా.. ఒకటిన్నర టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ గ్లిజరిన్ మూడింటిని బాగా కలిపి పెదాలపై రుద్ది.. మరుసటి రోజు మీ పెదాలను నీటితో క్లీన్ చేయండి.

పసుపు..

పసుపు కూడా నల్లని పెద్దాలను ఎర్రగా మారేలా చేస్తుంది. ఇందుకోసం..

2 స్పూన్ పాలు..పసుపు..

రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దీంతో పెదాలపై రుద్దండి. ప్యాక్ ఆరిపోయాక చల్లని నీటితో కడిగి మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

కొబ్బరి నూనె..

కొబ్బరినూనెని మాయిశ్చరైజర్‌లా వాడొచ్చు. దీనిని పగటిపూట, రాత్రుళ్ళు కూడా పెదాలపై రాయొచ్చు.

రోజ్ వాటర్..

AP 5PG 13 08 2025 WEDNESDAY qxp_Layout 1 13-08-2025 07:56 AM Page 5



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టో వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com